ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి

తహశీల్దార్‌కు వినతి అందించిన ఏపిటీఎఫ్ సభ్యులు

గూడూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు ఏపిటిఎఫ్ సభ్యులు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనికధర బకాయిలు విడుదల చేయడంలో, ఉద్యోగులకు సమయానుకూలంగా జరగాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంలో గాని ఏ మాత్రం ఉద్యోగ పక్షం వహించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు గాని, వేతన సవరణలు గాని, కరువు భత్యం మంజూరు గాని జరగడం లేదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచి మూడు నెలలు గడిచాయని, ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం రాజు, చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ వరప్రసాద్, అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్లు ఎన్ రాజశేఖర్, ఎల్ వెంకట్రావు, ఏ శ్రీధర్ బాబు,

మండల ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ల తొలగింపుపై...
ఆందోళన వద్దు

- అర్హత కల్గిన ప్రతి ఒక్కరు పెన్షన్ మంజూరు : కలెక్టర్

దివ్యాంగుల గ్రీవెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: జిల్లాలో వికలాంగుల పెన్షన్ తగ్గింపు, తొలగింపుపై వికలాంగులు ఎవ్వరు అందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్క వికలాంగుడికి వికలాంగ పెన్షన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన దివ్యాంగులకు గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌లో కొంత మంది వికలాంగులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో మాట్లాడుతూ తమకు అన్ని అర్హతలు వున్నప్పటికీ దివ్యాంగులు కాదని తమపై అనర్హత వేటు వేయడంతో తమకు పెన్షన్ అందడం లేదని ఆరోపించారు. శారీరక వైకల్యం వున్నప్పటికీ గంటల కొద్ది వెరిఫికేషన్ ప్రక్రియ వైద్య బృందం చేపట్టడం జరిగిందన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. పూర్తి వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ.5 వేలు నుండి రూ.15 వేలకు పెంచడం జరిగిందని, త్వరలో రీ-అసెస్‌మెంట్ కేంద్రాల ద్వారా ప్రత్యేక వైద్య బృందాలతో ఆరోగ్య పెన్షన్లను పెన్షన్ దారులు సదరన్ క్యాంపుల ద్వారా జిల్లాలోని వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా పెన్షన్ దారుల వివరాలు, అర్హతను పరిశీలించడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి అసెస్‌మెంట్ సెంటర్ ద్వారా డిఆర్‌డిఎ సిబ్బంది, ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కచ్చితంగా వుండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రీ అసెస్‌మెంట్ ద్వారా అర్హతను నిర్ధారించడం జరుగుతుందని, అసెస్‌మెంట్‌కు సుమారు 4 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హత లేని వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హత కలిగి వుండి పెన్షన్ కొల్పోయారని మరొకసారి పరిశీలించాలని వికలాంగుల అసోసియేషన్ సభ్యులు కోరారని ఆ మేరకు రీఅసెస్‌మెంట్ చేయడం జరుగుతుందన్నారు. అర్హత నిర్ధారించడంలో అక్రమాలు జరుగుతాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు పాదర్శకంగా రీఅసెస్‌మెంట్ నిర్వహించడానికి డాక్టర్‌తో పాటు ఆసుపత్రి సూపరిటెండెంట్ సైతం ధృవీకరణ పత్రంపై సంతకాలు చేయాల్సి వుంటుందన్నారు. అంగవైకల్యం వున్న శాతం ప్రకారం వికలాంగులకు శాతం నిర్ధారించడం జరుగుతుందన్నారు. అవసరమైన వీడియోగ్రఫీ నిర్వహించి ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. రీ-అసెస్‌మెంట్ సెంటర్‌లో ఒక ఆర్థో డాక్టర్ వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత వున్న వికలాంగులు కలవరపాటుకు లోనుకావద్దని నిజమైన అర్హత వున్న వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఓ డాక్టర్ పద్మాంజలి తదితరులు పాల్గొన్నారు.

నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకంపై నిషేధం: కలెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: జిల్లాలో ఎక్కడైనా నదీ పరివాహక ప్రదేశాల్లో ఇసుక తవ్వకాలు నిషేధిస్తూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఆదాయం కోసం కాకుండా ప్రజలకు సులభంగా ఇసుక అందుబాటులో వుంచడం ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు. జిల్లాలో మూడు ఇసుక డిపోలు, పట్టాశాండ్ నందు సుమారు 45,850 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ వుందన్నారు. ఇసుక పంపిణీ నియంత్రించడానికి రవాణా, గనులు, రెవెన్యూ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఇసుక కాంట్రాక్టర్లు జరిపిన ఇసుక అక్రమ తవ్వకాల గురించి ఎపిఎస్ఎసి సంస్థ పంపిన వివరాలను జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షించి తదుపరి చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా నదీ పరివాహక ప్రదేశాల్లో ఇసుక తవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలు ఉపయోగించిన యెడల, అక్రమంగా ప్రక్క రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఇసుక కమిటీ సభ్యులను ఆదేశించారు. ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. నాణ్యత, పరిమాణం ధర, సమయం కీలక అంశాలుగా పర్యవేక్షణలో వున్నాయన్నారు. అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయడానికి మైన్స్ శాఖ, పోలీసు అధికారులకు కఠినంగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించబడ్డాయన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, భూగర్భ గనుల శాఖ డిడి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, ఇరిగేషన్ ఇఇ, గ్రౌండ్ వాటర్ డిడి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్నదాతకు విరివిగా రుణాలు

- అక్రమాలపై చర్యలకు డిసిసిబి సర్వసభ్య సమావేశం ఆమోదం

డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: రైతులకు పంటసాగుకు విరివిగా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డిసిసిబి కార్యాలయ సమావేశభవనంలో బుధవారం డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి మార్ట్‌గేజ్ రుణాలు, పిఎం సూర్య ఘర్ యోజన రుణాలను విస్తృతంగా అందించడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని బ్రాంగ్‌లు, సింగిల్‌విండోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రుణాలు అర్హులైన వారికి పంపిణీ చేసి సకాలంలో వాటిని రికవరీ చేస్తే జిల్లా కేంద్ర సహకార బ్యాంకుతో పాటు సింగిల్‌విండోలు లాభాల బాటలో నడుస్తాయన్నారు. అలాగే గ్రామీణాబివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఇటీవల జరిగిన కొన్ని అవకతవకలపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌ను విచారణ అధికారిగా నియమితులయ్యారు. ఈ అక్రమాలపై జిల్లా రెవెన్యూ అధికారి నిర్వహించిన విచారణ నివేదిక కలెక్టర్ సుమిత్‌కుమార్ ద్వారా జిల్లా సహకార అధికారి లక్ష్మీకి అందింది. ఈ మేరకు జిల్లా సహకార అధికారి లక్ష్మీ ఈ నివేదికను బుధవారం జరిగిన డిసిసిబి సర్వసభ్య సమావేశం ముందుంచడంతో సమావేశం ఆమోదం తెలిపింది. ఈ నివేదికలో పొందుపరచిన అంశాలను మహాజన సభ సభ్యులకు డిసిఓ లక్ష్మీ వివరించగా, సమావేశంలో సభ్యులు నివేదికను సమీక్షించి తగిన చర్యలు తగిన చర్యలు తీసకోవడానికి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎస్.లక్ష్మీ, డిసిసిబి సిఇఓ శంకర్‌బాబు, సింగిల్‌విండోల పర్సన్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

ఈ ఏడాది నుంచే....
స్కిట్‌లో తరగతులు ప్రారంభం

-వసతులు పరిశీలించిన వైస్ ఛాన్సలర్, ఎంఎల్ఏ
- రు.120 కోట్లు పెట్టుబడికి ప్రభుత్వం అంగీకారం

స్కిట్ కళాశాలను పరిశీలించిన వైస్ చాన్సలర్, ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని జేయన్‌టియు స్కిట్ కళాశాల ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమౌతాయని జేయన్‌టియు వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు,శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రకటించారు. ఏడు సంవత్సరాల తరువాత పునఃప్రారంభ మౌతున్న కళాశాల ఇక నుంచి అనంతపురం జేయన్‌టియు సారధ్యంలో నిర్వహించ బడుతుంది. ఈ నేపధ్యంలో ఇక్కడ తరగతులు పునఃప్రారంభా నికి విద్యార్థులకు కల్పించిన వసతులను ఇరువురు కలసి పరిశీలించారు. 2009 వరకు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న కళాశాల వివిధ కారణా లతో ఖ్యాయిలా పడింది. 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వ పాలకులు పట్టించుకోక పోవటంతో 2019 నుంచి మూత పడింది. ఈ కళాశాలను ఎలాగైనా పునఃప్రారంభించుటకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పట్టుబట్టారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చొరవతో ప్రభుత్వమే మూడేళ్ళ పాటు రూ.120కోట్లు పెట్టుబడి పెట్టుటకు భరోసా ఇచ్చింది. ఈ మేరకు ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. అయితే ప్రారంభానికి సంబంధించి కొందరిలో అపోహ లున్నాయని అవి అవసరం లేదని వైస్ ఛాన్సలర్ స్పష్టం చేసారు.

పరిశీలనలు:

జేయన్‌టియు వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు, శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిలు మౌళిక సదుపాయాలను పరిశీలించారు. నెల క్రితం ఇరువురు ఇకనకడ చేపట్టాల్సిన పనులను, అలాగే తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు సూచించారు. ఈ నేపధ్యంలో ఆదేశించిన పనులు ఏమి జరిగాయన్నది పరిశీలించారు. నిర్వహణకు సదుపా యాలను, నూతన లేబరోటరీస్‌ను పరిశీలించారు. పరిశీలించిన తరువాత వైస్ ఛాన్సలర్ సుముఖత వ్యక్తం చేసారు. వారు తరగతి గదులను, డిజిటల్ లేబోరేటరీస్,కంప్యూటర్ లాబోరేటరీస్, హస్టల్ వసతులను పరిశీలించి తగు సూచనలు చేసారు. మూడో విడత ఎంసెట్ కౌన్సిలింగ్‌లో వెబ్ ఆప్షన్స్‌లో విద్యార్థులు నమోదు చచేసుకోవచ్చునని ప్రకటించారు.

ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం:

ఈ సందర్భంగా ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లా డుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభమౌతాయన్నారు. అందుకు అవసరమైన వసతులన్నీ చేపట్టామన్నారు. అన్ని అనుమతులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రకటించారు. ఇక్కడ చేరే విద్యార్థులకు మూడో వెబ్ కౌన్సిలింగ్‌లో అవకాశం లభించిందన్నారు. విద్యార్థులు చేరాలని కళాశాల మనుగడకు సహకరిం చాలని ఎంఎల్ఏ కోరారు. వైస్ ఛాన్సలర్ సుదర్శనరావు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని తమ అనుబంధ కళాశాలను ప్రారంభించుటకు అవసరమైన వసతులన్ని బాగున్నాయన్నారు.ఈ విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తామని తల్లిదండ్రుల్లో అపోహలొద్దని వివరించారు. విద్యార్థులకు అవసరమైన హాస్టల్ వసతి భవనం ఇవ్వటానికి దేవస్థానం ఇఒ అంగీకరించారని చెబుతూ విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఉంది కాబట్టి విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు.

బెల్ట్‌షాపుల నుండి...
ఏరులై పారుతున్న మద్యం

- బెల్ట్ షాపుల్లో రూ.30 ఎక్కువ
- ముడుపుల మత్తులో ఎక్సైజ్ అధికారులు!
- ఎక్కడైనా దొరుకుతున్న మద్యం

బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్ముతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు(ఫైల్‌ఫోటో)

గుడిపాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్స్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా బెల్ట్ మద్యం షాపుల నుండి మందుబాబులు అధిక ధరలకు మద్యం కొనుగోలు చేసి ప్రైవేటు వ్యక్తులకు లాభాలు వచ్చేలా చేస్తున్నారు. మద్యం షాపుల్లో మద్యం అమ్మకాలకు ప్రభుత్వం నిర్ణీత సమయం కేటాయించడంతో మద్యం షాపు నిర్వాహకులు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం దుకాణాల్లో లభ్యం అయ్యే ధరలకంటే రూ.30 నుండి రూ.40 అదనంగా విక్రయించి బెల్ట్ షాపు నిర్వాహకులు రోజుకు వేల రూపాయలు ఆర్జిస్తున్నారు. గుడిపాల మండల పరిధిలో రెండు మద్యం షాపులు వున్నప్పటికీ ప్రతి గ్రామంలోను ఈ రెండు మద్యం షాపులకు సంబంధించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.

మద్యం షాపుల్లో విక్రయించే ధరల కంటే బెల్ట్ షాపుల్లో రూ.30 ఎక్కువ విక్రయిస్తు ండటం, ఎప్పుడు వెళ్ళినా ఇక్కడ మద్యం అందుబాటులో వుంటుండంతో మందుబాబులు సైతం బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం అమ్మకాలను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు యాజమానులు ఇచ్చే నెలవారీ మామూళ్ళ కోసం పల్లె ప్రాంతాలకు వెళ్ళని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న మద్యం బెల్ట్‌షాపులను కట్టడి చేయాల్సిన అవసరం ఎక్సైజ్ శాఖకు వుంది.

రేపు తిరుపతికి సీఎం చంద్రబాబు

సదస్సు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం తిరుపతికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 14న తిరుపతిలో జరిగే మహిళా సాధికారతపై పార్లమెంటు, శాసనసభ కమిటీల జాతీయ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొనున్నట్లు తెలియజేశారు. సీఎం పర్యటనలో ఎక్కడా ఎటువంటి లోపాలకు తావివ్వకుండా కట్టుదిట్టమైన భద్రత ఉండాలన్నారు. సెప్టెంబరు 14న ఉదయం విజయవాడ నుంచి హెలికాప్టర్ ద్వారా తిరుపతి తాజ్ హోటల్ సమీపంలోని హెలిప్యాడ్ చేరుకుని శ్రీ కన్వెన్షన్ హాల్ నందు జరుగు ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అనంతరం తిరుచానూరు బైపాస్ నందు రాహుల్ కన్వెన్షన్ హాల్‌లో జరుగు మహిళా సాధికారతపై పార్లమెంటు, శాసన సభ కమిటీల జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మనోహర్ ఆచారి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా వైద్య శాఖాధికారి బాలకృష్ణ నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, ఆర్‌అండ్‌బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ హుండి ఆదాయం రూ. 22 లక్షల21 వేలు

- ఈవో శ్రీనివాసులు రెడ్డి

వెంకటగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: పోలేరమ్మ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం కనికపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు జరిగింది. 25 రోజులకుగాను ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ. 22 లక్షల21 వేల350 రూపాయలు. యూఎస్ఏ డాలర్ 5 డాలర్ డాలర్స్, బంగారం 1.852 గ్రాముల, వెండి 37. గ్రాములు భక్తులు సమర్పించారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి పి.రామకృష్ణ రెడ్డి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ గూడూరు వారు ఎం సుధీర్ వారి పర్యవేక్షణలో, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. జాతర సేవా కమిటీ వారు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, దేవాదాయ శాఖ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, శ్రీ భ్రమరాంబి సేవా సమితి స్వచ్ఛంద సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

పుష్పపల్లకిసేవకు భారీ ఏర్పాట్లు



పుష్పపల్లకి సేవకు విదేశి, స్వదేశిజాతి పుష్పాలతో సిద్ధం చేస్తున్న దృశ్యం

కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జరుగనున్న పుష్పపల్లకిసేవకు దేవస్థానం అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఉత్సవరోజులలో పుష్పపల్లకిసేవ ఒకటి. ఈ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఈసందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. పుష్పపల్లకి సేవకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశ ముండడంతో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. పుష్పపల్లకి సేవకు తరలివచ్చే భక్తులందరికి స్వామి దర్శనం కల్పించేందుకు ప్రత్యేక క్యూలైన్లు సిద్ధం చేశారు. అలాగే భక్తులకు కావలసిన స్వామివారి ప్రసాదాలను అందించడానికి కావలసిన లడ్డూ, వడ ప్రసాదాలను సిద్ధంగా వుంచినట్లు ఆలయ ఈఒ పెంచల కిషోర్ తెలిపారు. ఇదిలా వుండగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దీనితో పాటు భక్తుల కాలక్షేపం నిమిత్త పేరొందిన ప్రముఖ కళాకారులచే స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం నుండి రాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

భక్తులతో కలసి అన్నప్రసాదాలు

-స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించి కేంద్రమంత్రి

తిరుమల,సెప్టెంబర్12ప్రభాతవార్తప్రతినిధి:కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఈఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ మురళీకృష్ణ, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, భానుప్రకాశ్‌రెడ్డి,డిప్యూటీ ఈఒలు లోకనాధం, భాస్కర్ స్వాగతం పలికి దర్శనం చేయించారు.

-భక్తులకు అన్నప్రసాదాల వడ్డనతో అనుభూతి:

భక్తులకు అన్ని రకాలుగా సేవలందిస్తున్న శ్రీవారిసేవకుల సేవలు అమోఘమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొనియాడారు. స్వయంగా ఆమె భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించి భక్తిభావంతో సేవానిరతిని చాటుకున్నారు.

15,16 తేదీల్లో స్కూల్ గేమ్స్

శాంతిపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండల విద్యాశాఖ, పాఠశాల క్రీడల సమాఖ్య అధ్వర్యంలో అథ్లెటిక్స్, గేమ్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంఇఒలు తెలిపారు. 14-17 ఏళ్లలోపు విద్యార్థులకు 15న స్థానిక టేలర్ స్కూల్ గ్రౌండ్స్‌లో అథ్లెటిక్స్ పోటీలు, 16న మఠం ప్రభుత్వ హైస్కూల్ వద్ద కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, చెస్, యోగా పోటీలు జరుగుతాయన్నారు.

కౌసల్యం ద్వారా ఇంటినుంచే ఉపాధి అవకాశాలు

శాంతిపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: కౌసల్యం కార్యక్రమం ద్వారా విద్యా వంతులు ఇంటినుంచే ఉపాధి పొందే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఎంఒడిఒ పిఆర్ కుమార్ తెలిపారు. మఠం పంచాయతీలో జరుగుతున్న కౌసల్యం సర్వేను ఆయన పరిశీలించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండలంలో 4350మంది వర్క్‌ఫ్రం హోంకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈనెల 15లోగా ధృవ పత్రాలు అందించాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ మురళి, జయపాల్, కార్యదర్శి గౌస్‌బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా సరఫరాకై డిఎఒకు వినతి

శాంతిపురం/రామకుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: కుప్పం నియోజకవర్గంలో రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరుతూ శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణను పిఎసిఎస్ ఛైర్మన్లు గోపాల్, మహ్మద్ రఫీ, రమేష్ గోపాల్ కోరారు. సింగిల్‌విండోలకు యూరియాను సరఫరా చేస్తే తాము రైతులకు యూరియా పంపిణీ చేపడ్తామని డిఎఒకు వివరించారు.

పార్టీ నేతలు... ప్రజలకు అందుబాటులో ఉండాలి

కుప్పం,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెదేపా నేతలు ప్రజలకు అందుబాటులో ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ కోరారు. శుక్రవారం దాసేగా నూరు, చ ందం పంచాయతీల్లో తెదేపా పంచాయతీ సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఎన్నికల్లో ఆదరించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నేతలు వెంకటాచలం గౌడు, రామకృష్ణ, హైదర్‌వలీ, ఆశోక్, శేషగిరి, రాధాకృష్ణమూర్తి, మేఘనాథ ం, దామోదర్, మణి, గురుస్వామి పాల్గొన్నారు.

రూ.3.50 లక్షల విలువైన 7 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు చిత్తూరు నగరం, పరిసర మండలాల్లో దొంగతనానికి గురైన 3.50 లక్షల రూపాయల విలువైన ఏడు మోటార్ సైకిళ్ళను శుక్రవారం చిత్తూరు టుటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వన్‌టౌన్ ఇన్స్ పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఇన్స్ పెక్టర్ నెట్టికంఠయ్యలు వివరాలను వెల్లడిస్తూ ఎస్సీ నెట్టికంఠయ్య ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో మోటారు సైకిళ్ళ దొంగతనాలపై తమతో పాటు టుటౌన్ ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది కలిసి రెండు బృందాలుగా ఏర్పాటై మోటార్ సైకిళ్ళ దొంగతనాలపై దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని చిత్తూరు టుటౌన్, పరిసర మండలాల్లో జరిగిన ఏడు మోటారు సైకిళ్ళ దొంగలను పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా తోటపాళ్యం పాలేటమ్మ కోవిల్ స్ట్రీట్‌కు చెందిన ఎ.ఏసుదాస్ జయకుమార్(26), తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా విఒసి నగర్, సత్తువచారికి చెందిన లోకనాధన్(18)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. మోటారు సైకిళ్ళ దొంగతనాలు చేసిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టుటౌన్ ఇన్స్ పెక్టర్ నెట్టికంఠయ్య, వన్‌టౌన్ ఇన్స్ పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుళ్ళు రఫిఉల్లా, మునస్వామిలను డిఎస్పీ సాయినాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

మండల హ్యుమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడి మృతి

గుడిపాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: గుడిపాల మండల హ్యుమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు కోదండ నాయుడు శుక్రవారం గుడిపాల మండలం ఉయ్యాలచింత గ్రామంలో మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోదండనాయుడు పరిస్థితి శుక్రవారం విషమించడంతో మృతి చెందారు. మృతదేహానికి జాతీయ హ్యుమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు సంపత్‌కుమార్, కార్యదర్శి బుల్లెట్ రవి, మండల ఉపాధ్యక్షులు ప్రతాప్‌నాయుడు, యువత కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

తన సామాజిక వర్గానికి లాభం చేకూర్చడానికే తెరపైకి పిపిపి విధానం

- రాష్ట్ర బిఎస్పీ కార్యదర్శి కె.ప్రభాకర్ ధ్వజం

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: తన సామాజిక వర్గం అభివృద్ధి, లంచాలను పిచ్చలవిడి చేయడానికే సిఎం నారా చంద్రబాబునాయుడు పబ్లిక్, ప్రైవేటు, పార్ట్‌నర్‌షిప్ విధానంను తెరపైకి తీసుకువచ్చారని రాష్ట్ర బహుజనసమాజ్ పార్టీ కార్యదర్శి కె.ప్రభాకర్ ధ్వజమెత్తారు. జిల్లా బిఎస్పీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రబాబు అధ్యక్షతన పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కె.ప్రభాకర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. కూటమి సర్కారు ఎత్తుగడలను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.జిల్లా బిఎస్పీ అధ్యక్షులు సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తే ప్రధానమని అధికారం దక్కించుకున్న సిఎం చంద్రబాబునాయుడు ప్రస్తుతం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షపండుగా మిగిల్చే పనిలో పడ్డారని ఆరోపించారు.జిల్లా బిఎస్పీ నాయకులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడటం వల్ల దుష్పలితాలు

సదుం,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

యువత డ్రగ్స్ వాడటం వల్ల దుష్పలితాలు పొందుతారని ఎంపీడీవో హరిబాబు అన్నారు. శుక్రవారం సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే డ్రగ్స్ వాడటం వల్ల,పొగ తాగడం వల్ల కలిగే అనర్థాలు పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగ త్రాగడం వల్ల కలిగే నష్టాలను గురించి వివరించారు. విద్యార్థులచే బస్టాండ్ లో మానవ హారం ఏర్పరిచారు.ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : డిఎల్‌పివో

వెదురుకుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన వ్యాధులు ప్రబలుతాయని డిఎల్‌పివో రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని పచ్చికాపల్లంలో పారిశుద్ధ్యపనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో పెరుకుపోయిన చెత్తను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడి కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలా సహకారం

కల్లూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: అంగనవాడి కేంద్రం అభివృద్ధికి, అన్ని విధాల విధాల సహాయ సహకారాలు అందిస్తామని కల్లూరుకు చెందిన వ్యాపారవేత్త ఇమ్రాన్ అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఊడగమాకు లపల్లి, అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు వ్యాపారవేత్త ఇమ్రాన్ బాక్సులు పలకలు మ్యూట్స్ (చాపలు) ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యువరాణి, అంగనవాడి కార్యకర్త శారద పాల్గొన్నారు.

రొంపిచర్ల ఏఎంసి కమిటీ సభ్యురాలుగా విజయ

కల్లూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా రొంపిచర్ల వ్యవసాయం మార్కెట్ సభ్యురాలిగా విజయను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎంసి సభ్యురాలుగా విజయ నియమాకంపై బిజెపి జిల్లా కార్యదర్శి మాదాసు పార్థసారథి, మండల బిజెపి అధ్యక్షురాలు మొబిన, బిజెపి నాయకులు మాదాసు పార్థసారథి, ఎర్రయ్య తదితరులు హర్షం తెలిపారు.

పాఠశాలలో తల్లిదండ్రులు సమావేశం

పూతలపట్టు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి కొత్తకోట నందు 10వ తరగతి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శుక్రవారం ఉదయం 9.30లకు ప్రధానోపాధ్యాయుల వి. గోపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు టీవీలకు సెల్ ఫోన్‌లకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించినట్లుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, హేమ శ్రీ, స్నేహమాలిని పురుషోత్తమ రాజు, సూర్య, ప్రసన్న, అమృతవేణి, పూర్ణ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య నదిలో గుర్తు తెలియని శవం!

పలమనేరు టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

పలమనేరు మండలం కాలువపల్లె వద్ద కౌండిన్య నదిలో గుర్తు తెలియన వ్యక్తి మృతదేహం బయట పడింది. శుక్రవారం మృతదేహాన్ని పోలీసులు వెలికితీశారు. మృతుడు ఎడమచేతికి బంగారు చైను పోలిన వాచీ, నల్లటి చెప్పులు, మెడలో నల్లటి మాల ధరించివున్నాడు. వయస్సు 45 ఏళ్ళు వుండవచ్చు. రెండు రోజుల క్రితం నదిలో పడి మృతిచెందినట్లు, దీంతో మృతదేహం బాగా ఉబ్బిపోయి ముఖం గుర్తు పట్టలేని విధంగా ఉంది. ఇతను దూర ప్రాంతానికి చెందిన వాడా లేక చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వాడా అన్న విషయం అంతుబట్టడం లేదు. నదిలో ఈతకు వెళ్ళి మృతిచెందాడా, కాలు జారి పడ్డాడా లేక కావాలనే నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడా తెలియడంలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎవరైనా మృతదేహాన్ని గుర్తు పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్

108వ పుట్టిన రోజు వేడుకలు

పలమనేరు టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శతాధిక వృద్ధుడు పలమనేరు మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్ 108వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పలమనేరులో నివాసమున్న ఈయన వయస్సు పైబడ్డా ఇప్పటికీ తన పనులు తానే చేసుకుంటూ హుషారుగా చలాకీగా ఉన్నారు. ఈయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1964 నుండి 1969 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. కుటుంబ సభ్యులు ప్రతి ఏటా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి పేదలకు అన్నదానం బట్టలు పంపిణీ చేయడం ఆనవాయితీ వస్తోంది.పలువురు పురప్రముఖులు, సన్నిహితులు, రాజకీయ నాయకులు ఈయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలి పారు.

దేవదొడ్డిలో కీచక టీచర్‌కు దేహశుద్ధి

పలమనేరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: బైరెడ్డిపల్లె మండలం దేవదొడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచర్‌ను శుక్రవారం గ్రామస్తులు, విద్యార్థినుల తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. కన్న బిడ్డల్లా చూడాల్సిన విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఈ కీచక టీచర్ అరాచకాలు శృతిమీరడంతో చితకబాధి పోలీసులకు అప్పగించారు. మూడు నెలల క్రితం ఈ పాఠశాలకు ఇంగ్లీషు టీచర్‌గా వచ్చిన ఈయన రెండు నెలలుగా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించేవాడు. ఎక్కడ బడితే అక్కడ తాకడం గిల్లడం, ఎవరికైనా చెపితే మీ వాళ్ళు చనిపోతారు అంటూ బెదిరించేవాడు. ఎంఇఒ స్వయంగా పాఠశాలకు వచ్చి విద్యార్థినులను విచారించి వాస్తవాలు తెలుసుకున్నారు. ఎంఇఒ ఫిర్యాదు మేరకు పోలీసులు ఉపాధ్యాయుని అదుపులోకి తీసుకున్నారు.

కాణిపాకం ఆలయానికి ఎలక్ట్రికల్ బ్యాటరీ వాహనం విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు కెనరా బ్యాంకు వారు సుమారు 5.50 లక్షల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ వాహనాన్ని శుక్రవారం విరాళంగా అందజేశారు. ఆలయ దర్శనార్థం వచ్చే వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఈవాహనాన్ని కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో అందజేశారు, ఈవాహనాన్ని ఆలయ డిప్యూటీ ఈఒ సాగర్‌బాబుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఒలు రవీంద్రబాబు, ప్రసాద్, సీఏఓఒ నాగేశ్వరరావు,కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ, పాండురంగ, జనరల్ మేనేజర్ రామ్మోహన్, పట్నం కెనరా బ్యాంకు మేనేజర్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయాన్ని అభివృద్ధికై ప్రిన్సిపల్ కార్యదర్శికి వినతి

తవణంపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రం తవణంపల్లెలో వెలసిన అతి పురాతన శ్రీకోదండ రామాలయాన్ని ఆధునీకరించి అభివృద్ధి చేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్ లాల్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈమేరకు కోదండ రామాలయాన్ని ఆధునీకరించాలని, ప్రహరీ గోడ, లడ్డూబోటు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే అర్దగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో గత కొంత కాలం క్రితం తొలగించిన 16 మంది ఉద్యోగస్థులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కిన్నారు.

ఎంపీడీఓగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

ఐరాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

ఐరాల మండల ఎంపీడీ ఓగా ఎ.చంద్రశేఖం ర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఐరాల ఎంపీడీఓగా పనిచేస్తున్న ధనలక్ష్మీ పదోన్నతిపై డ్వామా ఏఈఒగా బదిలీ అయ్యారు. ఈమేరకు ఆమె స్థానంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న భువనేశ్వరిని ఇన్‌చార్జి ఎంపీడీఓగా గత రెండు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓను కార్యాలయం సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈనెల 15న మండల స్థాయి క్రీడా పోటీలు

తవణంపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

ఈనెల 15న తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల, బాలికల మండల స్థాయి క్రీడి పోటీలు క్రీడాకారులు ఎంపిక వుంటుందని ఎంఈఒలు హేమలత, మోహన్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం పి.వేణుగోపాల్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, యోగా, చెస్, బాడ్మింటన్, పై క్రీడా పోటీలకు మండలంలోని ప్రభుత్వ ఎయిడెడ్, ప్రయివేటు ఇతర పాఠశాలల క్రీడాకారులు పాల్గొనవచ్చునని తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రజాసమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత : మేయర్

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మేయర్ ఎస్ అముద సూచించారు. శుక్రవారం లక్ష్మీనగర్ కాలనీ, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీరించారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను కమిషనర్ నరసింహా పరిశీ లించి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొన్నారు. అలాగే ఆర్థికపరమైన సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు ఇవ్వాలన్నారు.డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, చిత్తూరురూరల్ ఎంపిడివో శ్రీనివాసులు, ఎంఈ వెంకటరామిరెడ్డి, డిటి ఇబ్రహీం, హౌసింగ్ డిఈ శ్రీధర్, రూఫ్ట మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజులు, టౌన్‌బ్యాంకు చైర్మెన్ రమేష్‌నాయుడు, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకం

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

కుటుంబం, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలమైనదని, కుటుంబసభ్యులను చూసుకోవడం, పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా సమాజానికి పునాది వేస్తారని పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌జ్యోతి తెలిపారు. శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల హక్కులు, భద్రతపై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తగా నవనీత వ్యవహరించగా, అధ్యాపకులు తరణి కృష్ణ,జ్యోత్న,కవిత,అమృత,హరి,భానుప్రకాష్, విద్యార్థినులు కార్యక్రమ విజయవంతంకు సహకరించారు.

మంత్రి లోకేష్ బాధ్యతగా వ్యవహరించారు : ఎంపి

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా ఆంధ్రప్రదేశ్‌కు రప్పించడంలో మంత్రి నారాలోకేష్ బాధ్యతగా వ్యవహరించి తండ్రికి తగ్గ తనయుడనిపించుకున్నారని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు కొనియాడారు. నేపాల్లో నెలకొన్న విధ్వంసకాండ, అల్లర్ల నేపధ్యంలో నేపధ్యంలో అక్కడ చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్‌కు సురక్షితంగా రప్పించడం కోసం లోకేష్‌బాబు తీసుకున్న చొరవ అభినందనీయమని, ముఖ్యమంత్రి ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అవడంపై ఎంపి హర్షం వ్యక్తం చేసారు. తెలుగు ప్రజల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చిత్తూరు ఎంపి దగ్గుమళ్లప్రసాదరావు పేర్కొన్నారు.

చౌడేపల్లిలో నిలచిన 108 సేవలు

చౌడేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

చౌడేపల్లి ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 108వాహన సేవలు నిలచిపోయాయి. దీంతో రోగులు, క్షతగాత్రులు అవస్థలు పడుతున్నారు. మండలంలో దాదాపు 50వేలకు పైగా జనాభా వున్నారు. అంతే కాకుండా పెద్దపంజాని, పుంగనూరు, సోమల మండలాలకు చెందిన కొందరు రోగులు ఇక్కడికి చికిత్స నిమిత్తం వస్తుంటారు. అత్యవసర చికిత్స కోసం వైద్యులు పుంగనూరు, మదనపల్లికి సిఫారస్సు చేస్తారు. అయితే గత నెల రోజులుగా చౌడేపల్లికి కేటాయించిన 108వాహనం అందుబాటులో లేదు. మరమ్మత్తుకు గురై మదనపల్లిలో వుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగులు, గర్భవతులే కాకుండా రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వారు తమ సొంత ఖర్చులతో బయట ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తోంది. ఇటీవల కాలంలో రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించగా 108సేవలు అందుబాటులో లేక క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు ఇకనైనా చౌడేపల్లి 108సేవలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

చౌడేపల్లిలో గ్రామకంఠం సరిహద్దులు నిర్ధారణ

చౌడేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం గ్రామ కంఠం సరిహద్దులను నిర్ధారించారు. పట్టణంలోని సర్వేనంబర్లు 158, 149, 177, గోసలకురపల్లిలో గల గ్రామ కంఠం స్థలాల్లో సరిహద్దులను గుర్తించారు. స్వామిత్వ సర్వేలో భాగంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సరిహద్దులను గుర్తించినట్లు పంచా యతీ కార్యదర్శి జాకీర్‌హుసేన్ తెలిపారు. సర్వేయర్లు మురళి, చంద్రశేఖర్, రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గువ్వల చొరతో కళాశాల పనులకు నిధులు మంజూరు

చౌడేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(బిట్టి) చొరవతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలు నిర్మాణాలకు రూ. 5లక్షలు మంజూరైంది. కళాశాల మట్టూ కంచె నిర్మాణానికి రూ. 2లక్షలు, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం భవనానికి రూ. 2.40లక్షలు, కళాశాల ప్రధాన గేటు నిర్మాణానికి రూ. 60వేలు మంజూరు అయినట్లు ఎంపిడిఓ లీలామాధవి తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు కళాశాల సమస్యలు తెలిపి పనులు మంజూరులో చొరవచూపిన గువ్వల రమేష్‌రెడ్డిని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

17న మండల సర్వసభ్య సమావేశం

చౌడేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 17న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ లీలామాధవి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో ఎంపిపి గాజుల రామ్మూర్తి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

దేశానికి, ప్రజలకు మంచే జరుగుతుంది

-శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానం

పుంగనూరు రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : దేశ ప్రజలకు, దేశానికి పూర్తి మంచి రోజులు వచ్చాయని అంత మంచే జరుగుతుందని హరిహరపుర శ్రీ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అన్నారు. పట్టణం లోని కోనేరు వద్ద శుక్రవారం వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ రామానంద తీర్థ సరస్వతి స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారు భక్తుల సమక్షంలో బృందావనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందజేశారు. మహోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తి కీర్తనలు ఆలపించారు.

ప్రతి మహిళను లక్షాధికారిణి చేయడమే కూటమి లక్ష్యం

వెదురుకుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

ప్రతి మహిళ ఆర్థికంగా పరిపుష్టి సాధించి లక్షాధికారిణి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వియం.థామస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నియోజకవర్

తిరుపతి డివిజన్

ఫీజు రీఎంబర్స్‌మెంటును విడుదల చేయండి

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల ఫీజురీయంబర్స్‌మెంటు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.6400కోట్లు బకాయిలున్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు ఎస్ కె జాకిర్, సమీర్,ప్రశాంత్‌లు మాట్లాడారు.

శివయ్య సేవలో ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరుని శుక్రవారం శ్రీకాళం జిల్లా నరసన్నపేట శాసనసభ్యులు జగ్గు రమణ మూర్తి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్ఓ కిరణ్‌రెడ్డి వేద పండితులతో స్వాగతం పలికారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు

నాలుగు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలి!

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని శుక్రవారం ఎపిటిఎఫ్ సారధ్య ంలో తొట్టంబేడు మండల కార్యలయం వద్ద ధార్నా జరిపారు.ఈ సందర్భంగా మండల ప్రతినిధులు రామదాసు,ఉదయ్‌కుమార్‌ల సారధ్యంలో జరిపిన ధర్నాలో ముఖ్యఅతిధిగా తిరుపతి జిల్లా ఎపిటిఎఫ్ అధ్యక్షులు మురళీకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు అరచేతిలో స్వర్గం చూపిన కూటమి నాయకులు అధికారానికి వచ్చి 15 నెలలు దాటుతున్నా పరిష్కారదిశలో పయనించటం లేదన్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల బాధ్యులు శివ,సుబ్రమణ్యంరెడ్డి, పెరుమాళ్,సుమలత, పద్మావతి, పద్మలత, భాస్కర్ సుబ్రమణ్యం,ముని మస్తాన్, నాగసత్య, మురళీ ప్రసాద్, వెంకటయ్య, ఈశ్వరయ్య, సుధాకర్ పాల్గొన్నారు.అనంతరం ఎంఆర్‌సి భవనంలో విద్యాశాఖాధికారి భాస్కర్‌కు మండల సమస్యలపై విన్నవించారు.

రైతుల లావాదేవిలు కంప్యూటర్ల ద్వారానే జరగాలి

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

రైతులకు సంబంధించిన ప్రతి లావాదేవిలను కంప్యూటర్ల ద్వారానే జరపాలని తిరుపతి డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి సురేష్‌కుమార్ వివరించారు. తంగేళ్ళపాళెం సింగిల్ విండో కార్యాలయ ంలో శుక్రవారం సిబ్బందికి ఆయన శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇక్కడ అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు ఎన్నో వెసులుబాట్లు కల్పిస్తున్నామన్నారు. కంప్యూటరైజేషన్‌తో పాటు ఈఆర్ పి పద్ధతిని పరిశీలించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్‌డిఎస్‌సి యస్ రవికుమార్, విజయ్‌కుమార్, శ్రీకాళహస్తి డిసిసి బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ సూపర్‌వైజర్లు మురళీకృష్ణారెడ్డి, శరత్‌కుమార్, సిఇఒ చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

22 నుంచి పరశురామేశ్వరాలయంలో దసరా ఉత్సవాలు

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరాలయంలో ఈ నెల 22 నుంచి దసరా నవరాత్రి మహోత్సవాలు నిర్వహించుటకు సిద్ధం చేసినట్లు చైర్మెన్ గిరినాయుడు, ఇఒ రామచంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ నెల 22న కలశ స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. అక్టోబర్ 2న రాజరాజేశ్వరి దేవి అలంకారంతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వివరించారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి రోజూ అలంకారాలుంటాయని ఉభయదారులు రూ.5116 చెల్లిస్తే నిర్వహించబడుతుందన్నారు.ప్రతి రోజూ సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించబడుతుందని రూ.516లు చెల్లించి పాల్గొనవచ్చునన్నారు.

పేట పాఠశాలలో ముందస్తు హిందీదివస్

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

ఏర్పేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీదినోత్సవంను నిర్వ హించారు. ప్రధానోపాధ్యా యులు జి.మారయ్య సారధ్యంలో హిందీ ఉపాధ్యాయులు హిందీ దివస్‌ను నిర్వహించారు. ఈస ందర్భంగా విద్యా ర్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను, వ్యాసరచన పోటీలు,పోస్టర్ మేకింగ్‌లపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు జి.మారయ్య, హిందీ ఉపాధ్యాయులు వెంకటరమణసార్ షంషేర్ ఖాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సారధ్యంలో నిరసన దినోత్సవం

శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి మండల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన దినోత్సవం నిర్వహించారు. ఎపిటిఎఫ్ సారధ్యంలో నిరసన దినోత్సవం చేపట్టారు. శ్రీకాళహస్తి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ సారధ్యంలో ఆందోళన చేపట్టారు. ముఖ్యంగా కరువు భత్యం మంజూరుచేయటంతో ప్రభుత్వం దోబూచు లాడుతుందన్నారు.ఈ మేరకు కొంత సేపు ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ బి.రవిచంద్రకు వినతి పత్రం అందించారు. ఆందోళనలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్‌గోపాల్,కే వెంకట్రాది, తిరుపతి జిల్లా ఎపిటిఎఫ్ అధ్యక్షులు బి.మురళీకృష్ణ, పట్టణశాఖ బాధ్యులు బి.సురేష్‌బాబు, వి.హరినాథ్, పిడిచంద్రశేఖర్, సూర్యం శ్రీనివాసులు, రామదాసు పెరుమాళ్ళు,ఈశ్వరయ్య,మమునిరాజా తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం

-ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ నెల 14,15 మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు " నిర్వహణపై స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు శుక్రవారం మధ్యాహ్నం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ పాత్రికేయులతో మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా స్వశక్తీకరణ కమిటీ ఒక జాయింట్ కమిటీ అని, ఇందులో 20 మంది లోక్ సభ సభ్యులు 10 మంది రాజ్యసభ సభ్యులు ఉంటారన్నారు. సాధారణంగా లోక్ సభ సభ్యుల్లో ఒకరు కమిటీకి ఛైర్ పర్సన్ గా ఉంటారని, ప్రస్తుతం పురందేశ్వరి ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటువంటి కమిటీలే అనేక రాష్ట్రాల శాసనసభల్లో, శాసనమండలిలో ఉంటాయన్నారు. మన రాష్ట్రంలో కూడా ఇది ఒక సంయుక్త కమిటీ, ముగ్గురు శాసన మండలి సభ్యులు, తొమ్మిది మంది శాసనసభ్యులతో పాటు, మన రాష్ట్రంలో సంయుక్త కమిటీ గౌరు చరితారెడ్డి చైర్పర్సన్ గా వ్యవహరిస్తారన్నారు. ఇలానే అనేక రాష్ట్రాల్లో శాసనసభల్లో కమిటీ ఉన్నాయన్నారు. మన రాష్ట్రం నుండి మొదటి రోజు 14 వ తారీకు ఉదయం సమావేశం ప్రారంభమౌతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

యర్రయ్యకు నివాళి

తొట్టంబేడు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం చోడవరం పంచాయితీలో తెలుగుదేశం నాయకులు యర్రయ్య సోదరుడు చోడవరం దామోదరం ఆకస్మికంగామృతిచెందారు.ఆయన మృతికి బొజ్జల.బృందమ్మ పూల మాలలువేసి నివాళ్ళు అర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానూభూతి తెలిపారు.ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తను కొల్పోవడం బాధకరమని అన్నారు.

ఆటో డ్రైవర్లకు నగదు ఇవ్వడం శుభపరిణామం

రేణిగుంట సెప్టెంబర్12ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తున్నట్లు బిజెపి, టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం శుభ పరిణామమని భారతీయ మజ్దూర్ సంఘ జిల్లా కార్యదర్శి, బిజెపి యువనేత వెంకటాద్రి యాదవ్ అన్నారు. బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎప్పటికీ అన్యాయం చేయదన్నారు. అనంతరం బి ఎం ఎస్ మజ్దూర్ సన్ నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్ల గందరగోళానికి తెర!

తిరుపతి విద్య, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

డిగ్రీ అడ్మిషన్ల విషయంలో ఇటు విద్యార్థులను,అటు తల్లిదండ్రులను, అధ్యాపకులను గందరగోళానికి గురి చేసి ఉన్నత విద్యామండలి అధికారులు ఎట్టకేలకు తెరదించారు.శనివారం సాయంత్రం వరకు ఇప్పటికే ఒఎఎండిసి వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ధృవీకరణ పత్రాల సమర్పణలో జరగిన పొరపాటును సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించారు. సీట్లు సాధించిన విద్యార్థులు తమకు కేటాయించిన కళాశాలలో సోమవారం రిపోర్టు చేసి అడ్మిషన్లు పొందాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

భూమిపై శాశ్వతంగా ఉండటానికి రాలేదు : హాపీజే ఖుర్ ఆన్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

మనిషి శాశ్వతంగా భూమిపై ఉండటానికి రాలేదని ఆత్మ శాశ్వత స్థానం స్వర్గమని దానిని సాధించుటకు ప్రయత్నించాలని హాపీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రతి ఒక్కరు సమయం లేదంటూ చెబుతుంటారని అయితే నేడు మానవ సంబంధాలు పూర్తిగా కనుమరుగయ్యాయన్నారు. సెల్‌ఫోన్ ప్రపంచంలో అంతా అయోమయంగా మారిందన్నారు. ఈ వాతావరణం మారాలని, మనం ఇక్కడ శాశ్వతంగా ఉండటానికా రాలేదని, పుట్టిన ప్రతి ఒక్కరు గిట్టక మానరు. అయితే ఇక్కడ ఉన్నంత కాలం అల్లాహ్ ఆరాధనలో నడచి స్వర్గస్తులు కావటానికి ప్రయత్నించాలన్నారు. అందుకు మూలం మనం దివ్యఖుర్ ఆన్‌ను నేర్చుకోవాలి. ఈ మాన్‌కు మూలం నమాజు. ప్రతి రోజూ అల్లాహ్ ఆరాధనలో పునీతులు కావాలని రేహాన్ సూచించారు.

శ్రీకాళహస్తికి కొత్త డిపోమేనేజర్

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి ఎపియస్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌గా మదనపల్లి ఆర్‌టిసి డిపోలో పని చేస్తున్న రేవతిని ఇక్కడికి బదిలి చేసారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన మునిచంద్ర తిరుమలకు బదిలి కాగా ఆయన స్థానంలో రేవతిని నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యూనియన్ నాయకులు,గ్యారేజ్ సిబ్బంది స్వాగతం పలికారు. సిబ్బంది ప్రయాణీకులను దేవుళ్ళుగా భావించి వ్యవహారించాలని రేవతి సూచించారు. తనకు సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

రేణిగుంట ఎంపీడీవోగా రవిచంద్ర

రేణిగుంట, సెప్టెంబర్12 ప్రభాతవార్త: ఎంపీడీవో గా కె.వి. రవిచంద్ర శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పాకాల మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏవోగా విధులు నిర్వహిస్తున్నాయన పదోన్నతిపై రేణిగుంటకు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇంచార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ప్రభురావు తిరిగి యథాస్థానంలో ఈవో పీఆర్డిగా కొనసాగనున్నారు. సన్మానించిన వారిలో రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, కార్యాలయ ఏవో పిచ్చి రెడ్డి, సిబ్బంది ఉన్నారు..

.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం:

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తిలోని 132 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని మండలాల్లో రెండవ శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ డివిజన్‌కు చెందిన ఎం.చిన్నరెడ్డెప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీకాళహస్తి టౌన్, రూరల్, తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, ఏర్పేడు, కెవిబిపురం మండల పరిధిలో విద్యుత్ సరపరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు.ఈ ప్రాంతాల ప్రజలు వ్యాపారులు గమనించి ప్రత్యామ్నాయం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రగాఢ సంతాపం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని33వ వార్డులో సీనియన్ వైకాపా నాయకుడు రేణిగుంట కృష్ణారెడ్డి హఠాన్మరణం చెందారు.ఆయన మృతదేహానికి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి వారి సహారులు నివాళులర్పించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి, జైకృష్ణారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, శరవణ రెడ్డి, మున్నా స్వామి, శంకర్,ఆర్కాట్ శంకర్, మున్నారాయల్, ధిల్లిబాబు, బాబు, ప్రేమ్ అక్షిత్ ఉన్నారు.

శివయ్య సన్నిధిలో కేంద్ర మంత్రి పూజలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహిమాన్వితా రాహుకేతుదోష నివారణ పూజలను శుక్రవారం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక,పాడి అభివృద్ధి పరిశ్రమల మంత్రి ఎస్‌పి సిబాల్ కుటుంబ సభ్యులతో కలసి జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఏర్పాట్లును మోహన్,టెంపుల్ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, సూపరింటెండెంట్ నాగభూషనం యాదవ్‌లు పర్యవేక్షించారు.

కారుతో సహా...ఎర్రచందనం దుంగలు పట్టివేత

భాకరాపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

భాకరాపేట అటవీ క్షేత్రాధికారి వివరాలమేరకు ఆయనకు రబడిన సమాచారం మేరకు గురువారం రాత్రి రాబడిన సమాచారం మేరకు పసుపులేటివారిపల్లి సమీపంలో గల మామిడి తోటలో ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కారులో ఎర్రచందనం లోడు చేస్తుండగా పట్టుకోవడానికి ప్రయత్నించగా పారిపోయారని, కారుని పరిశీలించగా ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నట్టు తెలిపారు

నత్తం హరిబాబుకు దళితవీర్‌అవార్డు

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి,తొట్టంబేడు మండలాల్లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులు దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో ఆర్డినేటర్ నత్తం హరిబాబుకు శుక్రవారం గుంటూరులో దళితవీర్ అవార్డును అందుకున్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ భావజాలంతో దళిత జాతిజనులకు అండగా అందుబాటులో ఉంటూ మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేషకృషి చేస్తునందుకు దళితవీర్ 2025ను గుంటూరులోని బ్రాడీపేట సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చెర్మెన్ బక్కి వెంకటయ్య,దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి.వినయ్‌కుమార్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజనఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం.భాగ్యరావు,గుంటూరు జిల్లా అధ్యక్షుడుభూపతి సునీల్ కుమార్,డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,కులవివక్షవ్యతిరేక పోరాట కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి దేవి ఆలయంలో ' సౌందర్యలహరి' పారాయణం

తిరుపతిరూరల్,సెప్టెంబర్12 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ తుమ్మలగుంట క్రాస్‌లో ఎల్ఎస్ నగర్‌లో వెలసిన శ్రీశక్తి చాముండేశ్వరి దేవి ఆలయం లో 'సౌందర్యలహరి' కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో పారాయణం నిర్వహించడమే కాకుండా భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించారు. యన్‌వి.శాంతమ్మ, రుక్మిణమ్మల సారధ్యంలో సౌందర్యలహరి పారాయణాన్ని అద్భుతంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆ కార్యక్రమాన్ని తిలకించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నారాయణ, సిబ్బంది, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మీ దాతృత్వానికి ధన్యవాదాలు

-దొర్నకంబాల స్కూల్‌కు బైరెడ్డి భానుప్రకాష్ దాతృత్వం

చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: దొర్నకరంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ బైరెడ్డి భానుప్రకాష్‌తో మీ దాతృత్వానికి ధన్యవాదాలని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి తనకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థితికి చేరుకోవడంలో దోహదపడిన పాఠశాలకు తనవంతుగా 10 కంప్యూటర్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల విద్యాశాఖాధికారులు ఎంఈఒ 1 శ్రీవరం లలితకుమారి, ఎంఈఒ-2 భాస్కర్ బాబు మాట్లాడుతూ సొంతూరులోని పాఠశాలను విస్మరించకుండా భావితరాలకు తనవంతుగా ఏదైనా చేయాలనే సంకల్పం గొప్పదన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎంఈఒలతో పాటు ప్రధానోపాధ్యాయుడు డి.జగదీష్‌తో కలసి భానుప్రకాష్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

కైలాష్‌ధామంకు విశ్రాతంత ఉద్యోగుల వితరణ

చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ప్రజాప్రయోజనార్థం ఎంఎల్ఏ పులివర్తి నాని చారిత్రాత్మక చంద్రగిరిలో చేస్తున్న కృషికి తమవంతు చేయూతగా విశ్రాంత ఉద్యోగులు సైతం తమ ఔదార్యం ప్రదర్శించారు. చంద్రగిరి మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం శుక్రవారం కైలాష్‌ధామం నిర్మాణ కార్యనిర్వహకులకు రూ.2.16 లక్షలు వితరణ చేశారు. ఆ మేరకు కైలాష్‌ధామం నిర్వహక కమిటీ చైర్మన్, సభ్యులు ఎస్.నాగరాజ నాయుడు, వీరంగారి రమేష్ రెడ్డి, ఓంకార్ భరత్‌రాజ్‌లకు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెరుమాళ్‌పల్లి గురుమూర్తి రెడ్డి, కార్యదర్శి నరశింహారెడ్డి, పి.నార్ధన్ రెడ్డి, ఇతర సభ్యులతో కలసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కైలాష్‌ధామం కమిటీ నిర్వహకులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎంఎల్ఏ పులివర్తి నాని ప్రత్యేకంగా విశ్రాంత ఉద్యోగ సంఘానికి అభినందలు తెలియజేశారని అన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఇన్సూరెన్స్ నగదు లక్ష

చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో (ఈసిఈ) విద్యాభ్యాసం చేస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థి షేక్ బషీర్ ఈ ఏడాది ఏప్రిల్ 28న మధ్యాహ్నం తన స్నేహితులతో కలసి చంద్రగిరి పాతపేట వ్యవసాయ పొలం వద్ద గల బావి వరకు చేరుకుని ఈతరానప్పటికీ బావిలోనికి దూకేశాడు. దీంతో ప్రమాదవశాత్తూ బావిలో మృతి చెందాడు. ఈ నేపధ్యంలో కళాశాల విద్యార్థుల కోసం కళాశాల తరపున జనతా పర్సనల్ యాక్సిడెంట్ సూక్ష్మ భీమా పాలసీ, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, తిరుపతి ఇన్సూ రెన్స్ కంపెనీ ద్వారా మంజూరైన లక్ష రూపాయలను కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: విద్యుత్ సరఫరాలోని లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన ప్రక్రియలను నిర్వహించేందుకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎం.చిన్నరెడ్డెప్ప శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గంగమ్మబోర్డు సభ్యుడు చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు

తిరుపతి, సెప్టెంబర్12ప్రభాతవార్త: బిజెపి నాయకుడు తమ్మిశెట్టి చంద్రశేఖం "రాయల్ తాతయ్యగుంట గంగమ్మ బోర్డు సభ్యుడుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన్ను బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాధరెడ్డి, ఎస్వీఎం వెంకటేశ్, కరాటే శ్రీనివాస్, వాసు,గోపి దుశ్శాలువతోసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మండల స్థాయి అండర్ 14,17సెలక్షన్

భాకరాపేట, సెప్టెంబర్12 ప్రభాతవార్త: చిన్నగొట్టిగల్లు లో భాకరాపేట :ప్రభాతవార్త :బాల బాలికల అండర్ 14,17 క్రీడా మండల స్థాయి సెలక్షన్ నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు అయన మీడియా తో మాట్లాడుతూ ఈనెల 16,17తేదీలలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మొదటి రోజు కోకో, కబడ్డీ, వాలీ బాల్, యోగ, చెస్ బ్యాట్ మింటన్ రెండవరోజు అథ్లెటిక్స్ జరుగునని అలాగే మండలం లోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాల పీడీ లు క్రీడాకారులను, క్రీడా సామాగ్రి తీసుకోని రావాలనిఅయన ఒక ప్రకటనలో తెలిపారు

విద్యా సమాచార క్యాలెండర్లు పంపిణీ

పాకాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: పాకాల మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యా విషయక క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగిందని పాకాల మండల విద్యా శాఖాధికారి లింగయ్య అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయా పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చిన క్యాలెండర్‌లను సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ఈ క్యాలెండర్‌లో ఏయే నెలలో ఏమిమి పాఠాలు చెప్పాలో ఉంటాయని దానిని అనుసరించి ఉపాధ్యాయులు పాఠాలు భోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

సుదర్శన్ స్థానికులచే అభినందన

తిరుచానూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: తిరుచానూరు లో చిన్న పిల్లవాడు ఏడుస్తూ చేసిన ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించి పరిష్కరించిన పోలీస్ కానిస్టేబుల్ సుదర్శన్‌ను స్థానికులు గుడ్ జాబ్ అంటూ ప్రశంసించారు. పద్మావతి అమ్మవారి ఆలయం సమీపన శుక్రవారం ఉదయం పెట్ర

ఎన్‌బికెఆర్‌లో ముగిసిన ఆర్మీ శిక్షణా తరగతులు

కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమైన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆర్మీ అధికారి కల్నల్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్మీలో పనిచేస్తున్న జవాన్లకు ఎన్‌సిసి ఆఫీసర్లుగా పనిచేయడానికి అవసరమైన శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించి 35 మంది ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్‌బికెఆర్‌లో శిక్షణ ఇవ్వడానికి అనుమతి మంజూరు చేసిన కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న ఆర్మీ అధికారులకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి ధ్రువపత్రాలు పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి గోవిందు మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

14న గూడలిలో ఉచిత వైద్యశిబిరం

కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని గూడలి గ్రామంలో ఈ నెల 14న ఉదయం 9.30 గంటల నుంచి ఉచిత వైద్యశిబిరాన్ని జనతా క్లినిక్ సౌజన్యంతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాజనాల, ఎ.నాగార్జున తెలిపారు. జనతా క్లినిక్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఉచితవైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ జగదీష్, డాక్టర్ విక్రమ్‌రెడ్డి హాజరై రక్తహీనత, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పి, నడుము నొప్పి, బిపి, షుగర్, గ్యాస్ట్రిక్ తదితర వ్యాధులకు పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9642414572 నంబరును సంప్రదించాలని కోరారు.

ఉపాధి అక్రమాలపై ఏపీడీ విచారణ

డక్కిలి, సెప్టంబర్12 ప్రభాతవార్త: డక్కిలి పంచాయతీలో ఉపాధిహామీ పథకం పనుల్లో జరిగిన అక్రమాలుపై శుక్రవారం తిరుపతి జిల్లా డ్వామా ఏపీడీ వరప్రసాద్ స్థానిక సచివాలయంలో విచారణ జరిపారు.ఈనెల4వ తేదీన డక్కిలికి చెందిన ఉపాధిహామీ మేట్ ప్రతాప్‌రెడ్డి మస్టర్లలో మాయాజాలం ప్రదర్శించినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఈమేరకు ఆయన విచారణ చేపట్టి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఇందులో భాగంగా మస్టర్లు,ఫోటో మార్పులు గుర్తించి ఏపీఓ, టీఏలతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల4వ తేదిన 8మంది కూలీలు పేర్లుతో మస్టర్లు ఎక్కడం, కూలీలు హాజరుకాకపోడం వాస్తవమేనన్నారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయన్నుట్లు తెలిపారు.

పోలేరమ్మ గుడివద్ద భక్తుల రద్దీ

వెంకటగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:పోలేరమ్మ జాతర ముగిసిన అమ్మవారి గుడి వద్ద భక్తుల రద్దీ తగ్గలేదు. వేలాదిమంది భక్తులు వచ్చే అమ్మవారిని శుక్రవారం కూడా దర్శించుకున్నారు. భక్తులు క్యూ లైన్‌లో వచ్చే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహిస్తారు. పెద్ద పార్టీ క్యూలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారి గుడి ఉన్న బజారు వీధి మొత్తం నిండిపోయింది. జాతర ముగిసిన భక్తుల సందడి తగ్గలేదు. వెంకటగిరి కోలాహలంగా మారింది.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లోని శ్రీనివాస జూనియర్ కాలేజిలో శుక్రవారం మెరైన్ సీఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌ఐ శివసౌమ్య డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే జీవితం నాశనమవుతుందని మెరైన్ సీఐ వెంకటేశ్వరరెడ్డి చెప్పారు. విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలన్నారు. నేడు డ్రగ్స్ ప్రభావంతో ఎంతోమంది చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకన్న పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల కొరతపై అపోహలు వద్దు

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని, ఈ నెలాఖరులోగా రైతులకు పంటలకు సరిపడా యూరియా అందుబాటులోకి వస్తుందని మండల వ్యవసాయాధికారి కాంచన తెలిపారు. శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రైతులచే మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రైతులను చైతన్యపరిచే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కాంచన మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభం నుంచే యూరియా రైతులకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఆర్ఎస్‌కెల ద్వారా రైతులకు ఎరువుల సరఫరా జరుగుతుందని ఆమె తెలిపారు. తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఎరువుల కొరత విషయమై వివరించారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: నవజీవన్ ఆర్గనైజేషన్ సిసిపియు ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభా జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజీ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, వ్యాధి సోకకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై విద్యార్థులకు వివరించారు. నవజీవన్ సంస్థకు చెందిన ఎఎన్‌ఎంలచే కొంతమంది ప్రజలకు ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబురెడ్డి, ఓఆర్‌డబ్ల్యులు మంజుల, పి.నందిని తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా సూళ్లూరుపేట పట్టణం, మండలంతో పాటు దొరవారిసత్రం, తడ మండలాల్లో శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత అమల్లో ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఏ శేఖర్ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాల్యవివాహాలను అరికట్టాలి : సిడిపి

బాలాయపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలం వెంగమాంబపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మిషన్ శక్తి సంకల్ప యాప్‌పై వెంకటగిరి ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిని శంషాద్ భేగం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు గుడ్ టచ్ బాడ్ టచ్ కిశోర బాలికలపై అవగాహనా కల్పించారు. ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని కోరారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని సిడిపిఓ షంషాద్ భేగం తెలిపారు. ఇటీవల నిడిగల్లు సుబ్రహ్మణ్యం గ్రామాలలో బాల్యవివాహాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వడంతో వెళ్లి నిలిపేశాం అన్నారు. టాటా ట్రస్ట్ ప్రోగ్రాం నిర్వాహకురాలు వియస్‌యస్ లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్ శ్రీ శక్తి పథకం ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణం ప్రవేశపెటిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిడిపిఓ షంషాద్ భేగం, హెహో యామ్ సుమతి టాటా ట్రస్ట్ ప్రోగ్రాం నిర్వాహకురాలు వియస్‌యస్ లక్ష్మిలు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

నానో యూరియాపై మానవహారం

వాకాడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని నెల్లిపూడి గ్రామంలో శుక్రవారం నానో యూరియా, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి అగ్రికల్చర్ అధికారిని దీప రైతులకు వివరించారు. రైతులతో మానవహారంగా ఏర్పడి మండల వ్యవసాయ అధికారిణి దీప అవగాహన కల్పించి వివరించారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

వాకాడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండలంలో వున్న ఏపిఎసేడబ్ల్యూఆర్ పాఠశాలలోని 8,9 తరగతులు విద్యార్థులకు పిఎంఆర్కెవీవై పథకం పై స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిమాంస్ట్రేషన్ ఎస్‌టిఎల్‌ఏఏటలు సుధా, పరమేశ్వరిలచే మట్టి నమూనాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతిని మట్టిలోని పోషక విలువులు కోల్పోతూ వున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు శ్రీనివాస్, సాయిల్ కన్సర్వేషన్ వ్యవసాయ అధికారి చక్రవర్తి, కెవికె సైంటిస్ట్ రాజీవని, వాకాడు మండల వ్యవసాయాధికారి దీపా, ఇంచార్జి హెచ్‌ఎం వెంకయ్య, సైన్స్ టీచర్ దేవదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన కలిగివుండాలి

నాయుడుపేట, సెప్టంబరు 12 ప్రభాతవార్త : నానో యూరియాపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి వుండాలని నాయుడుపేట వ్యవసాయశాఖాధికారి గణేష్ తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులు, ఫర్టిలైజర్స్ నిర్వాహకులు వ్యవసాయ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటరు వరకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంతో వ్యవసాయసాగు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రైతులు,పెర్టిలైజర్ నిర్వహకులు, వివిఎలు తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

దొరవారి సత్రం,సెప్టెంబర్ 12ప్రభాతవార్త: దొరవారి సత్రం మండల పరిధిలోని సంకల్ప కార్యక్రమంలో భాగంగా దొరవారిసత్రం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కార్యక్రమాలు బాల్వివాహాలు వ్యక్తిగత పరిశుభ్రత అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివి సత్రం స్కూల్ హెచ్‌ఎం నరసింహులు ఐసిడిఎస్ సూపర్వైజర్ అంకమ్మ,ప్రసన్న లలితమ్మ జానకి పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

నిత్య శ్రామికుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి

- జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

గూడూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: సిపియం పార్టీ ఆల్ ఇండియా పూర్వపు కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా గూడూరు సిపియం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గూడూరు డివిజన్ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా స్థానిక సి.పి.ఎం పార్టీ కార్యాలయానికి లింగారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి దాత సహకారంతో వాటర్ ప్లాంట్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాటర్ ప్లాంట్ ను జిల్లా కార్యదర్శి వంద వాసి నాగరాజు చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ విరామ మెరుగని,నిత్య శ్రామికుడు, పార్లమెంటేరియన్, ఉత్తమ భాషా కోవిదుడు, వామపక్ష వాది కామ్రేడ్ సీతారాం ఏచూరి మద్రాసులో అత్యున్నత విద్యావంతుల కుటుంబంలో జన్మించారన్నారు. తాను చదువుకున్న జెఎన్ యుకు స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిలుగా ఎస్ఎఫ్ఐ పక్షాన మూడుసార్లు ఎన్నికయ్యారని తెలిపారు. ఇది "గ్రేట్ కదా అని ఎవరైనా అంటే" నన్ను ప్రెసిడెంట్ గా ఎన్నుకొన్న విద్యార్థులది మరింత గ్రేట్ కదా అనే వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి,(ఎల్ఐసి) ఐసిఈయు సెక్రెటరీ ఎం. శివకుమార్, సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య, ఆర్టీసీ జి.వి రమణయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, భవన నిర్మాణ సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, ఆటో సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు,రఫీ, ఎస్కే.మున్న, ఎస్.డి.రఫీ, గండికోట మధు, గుర్రం రమనయ్య,బి.చంద్రయ్య బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

-రాయలసీమ రంగస్థలి నృత్యోత్సవాల్లో ప్రముఖులు

తిరుపతి,సెప్టెంబర్12 ప్రభాతవార్త: నేటి యువతకు,చిన్నపిల్లలకు నాటకరంగం వైశిష్ట్యాన్ని తెలియజేసి, అంతరించిపోతున్న నాటకరంగాన్ని బ్రతికించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. మహతి కళాక్షేత్రం వేదికగా టిటిడి సౌజన్యంతో రాయలసీమ రంగస్థలి కళాసంస్థ 35వ వార్షిక నృత్యోత్సవాలను శుక్రవారం ఉదయం ప్రారంభించింది. మూడురోజులు జరిగే ఈ ఉత్సవాల్లో తెలుగురాష్ట్రాల నుండి చిన్నారులైన కళాకారులు, కళలను ప్రోత్సహించే అభిమానులు భారీగా భాగస్వాములయ్యారు. అనేక కళాబృందాలు పాల్గోని తమతమ ప్రతిభను కనబరచనున్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా కళలను ప్రోత్సహిస్తూ సాంప్రదాయాలను గౌరవించడం రాయలసీమరంగస్థలి కళాసంస్థ యాజమాన్యం చేపడుతోందన్నారు. ఇతిహాస పురాణాలతో భాగమైన ఇలాంటి నృత్య ప్రదర్శనలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో కళాకారులకు చేదోడు అందించినట్లవుతుందని బిజెపి నాయకుడు పి.నీవన్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌స్వామి, కోండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, నాగేశ్వరరావు, ఎస్వీఎం వెంకటేశ్, కరాటే శ్రీనివాస్, మల్లారపు వాసు,గోపి, సుబ్రమణ్యం యాదవ్ పాల్గోన్నారు. మూడురోజులు కళాకారులు తమతమ ప్రతిభను కనబరచి శ్రీవారి అనుగ్రహంతో దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు.

సాంకేతికతపై రైతులకు విజ్ఞాన యాత్ర

రేణిగుంట, సెప్టెంబర్12 ప్రభాతవార్త: మండలంలోని కరకంబాడి పంచాయతీ చైతన్య పురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, చిత్తూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సహకారంతో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు ఏర్పాటు చేసిన రెండు రోజుల వ్యవసాయ విజ్ఞాన యాత్రలో దిగ్విజయంగా జరిగిందన్నారు. బుచ్చినాయుడుకండ్రిగ, తొట్టంబేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి మండలాలకు చెందిన 120 మంది రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి నూతన వ్యవసాయ సాంకేతికతపై అవగాహన పొందారని కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. డా.ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంద పరిశోధనా సంస్థల నుండి విడుదలైన నూతన వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయటమే కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కృషీ విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్, రాము కుమార్, అనూష, కె.వి.కె సిబ్బంది బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, రేణిగుంట శ్రీకాళహస్తి మండలాల చెందిన రైతులు విజ్ఞానయాత్రలో పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా రమణ

తిరుపతి విద్య, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎంవి రమణ పదోన్నతిపై ఎన్జీరంగా వర్సిటీ రిజిస్ట్రార్‌గా శుక్రవారం నియమతులయ్యారు.డాక్టర్ రమణ వ్యవసాయ వర్సిటీ నందు వివిధ హోదాలలో గత 34 సంవత్సరాలుగా బోధన, పరిశోధన రంగాలలో సుదీర్ఘమైన సేవలు అందించారు. ముఖ్యంగా ఇరిగేషన్ ఇంజనీరింగ్, నీరు భూసార సంరక్షణ అంశాలపై విశేష అనుభవజ్ఞులు డాక్టర్ రమణ వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం నందు ఇప్పటివరకు ఏడు మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మరియు ఇద్దరు పీహెచ్డీ విద్యార్థులను మార్గ నిర్దేశం చేయడం జరిగింది.నూతన రిజిస్ట్రార్‌గా మెరుగైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం



తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని సెవ్టిన్ తిరుపతి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.వి. మెడికల్ కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. బి. జనార్ధన రాజు ముఖ్య అతిథిగా హాజరై, ప్రథమ చికిత్స ప్రాధాన్యతపై విశదీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికీ తెలుసుకోవడం అవసరమని, ఇది ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. సీనియర్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ రత్న శేఖర్ విద్యార్థులకు ప్రథమ చికిత్స పద్ధతులపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చి, వివిధ అత్యవసర పరిస్థితుల్లో అనుసరించవలసిన చర్యలను చూపించారు.
సెవ్టిన్ తిరుపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మోహన్‌కుమార్ రెడ్డి, ప్రథమ చికిత్సపై అవగాహన పెంచడంలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. ద్వారకానాథ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు వారి వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి. రాజామోహన్‌రెడ్డి, ఎన్.సి.సి. ఏ.ఎన్.ఓ. ఉదయ్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రథమ చికిత్సపై అవగాహనతో పాటు ప్రయోగాత్మక పరిజ్ఞానం పొందారు.

దివ్యాంగులకు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేకంగా మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహించారు. సమగ్ర శిక్షణ అధ్వర్యంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న క్యాంపుల్లో భాగంగా ఇక్కడి జిల్లా పరిషత్ పాఠశాలలో డిఇఓ వివిఎన్ కుమార్ సారధ్యంలో నిర్వహించారు. ఈ క్యాంపుకు నియోజకవర్గంలోని ఏర్పేడు, తొట్టంబేడు, కెవిబిపురం, వరదయ్యపాళెం, బుచ్చినాయుడు కండ్రిగల నుంచి ప్రత్యేకావసరాలుకల్గిన 135 మంది పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్,ఐ కో ఆర్టినేటర్, చంద్రశేఖర్‌రెడ్డి, సిఎంఓ సురేష్, ఎటిఎం సుధాకర్‌నాయుడు, చంద్రశేఖర్‌నాయుడు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఎంఇఓ భువనేశ్వరి, బాలయ్య తొట్టంబేడు ఎంఇఓ భాస్కర్, వైద్యాధికారి డాక్టర్ ప్రియ సిబ్బంది,ఐఆర్‌టిలు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

15వ తేదిన జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేది సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జూనియర్ బాల బాలికలు కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి స్టేడియం వేదికగా నిర్వహించు ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 20 సంవత్సరాలలోపు ఉండాలని, 31.12.2006 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. బాలురు బరువు తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, 10వ తరగతి మార్కుల జాబితాతో పాటు 5 పాస్ పోర్టు సైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22 నుండి 25వ తేది వరకు విజయవాడలో జరుగు 51వ రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల టోర్నీలో పాల్గొంటారని తెలియజేసారు. వివరాలకు 9440078979, 7993014997, సుమన్‌ను, 7032467395 శ్రీకాంత్ నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

కళాకారుల తయారు చేసిన వస్తువులను... సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : చేనేత,హస్తకళాకారుల అమృత హస్తాలతో తయారు చేసిన వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి ఈవో ఖాధర్ వల్లీ అన్నారు. తిరుపతి శివశక్తి కల్యాణ మండపంలో చేనేత, హస్తకళల మేళాను సందర్శించి కళాకారుల గొప్పతనాన్ని వివరించారు. మేళాకి వివిధ రాష్ట్రాల నుంచి 35 మంది కళాకారులు వారు తయారు చేసిన బెడ్‌షిట్స్, చెక్క బొమ్మలు, చెప్పులు, చేనేత వస్త్రాలు,షర్స్, ఖాదీ టాప్స్,చీరలు, డ్రెస్‌మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్కృతి కల్చరల్ క్రాఫ్ట్ సొసైటీ తిరుపతి సెక్రటరీ మహేష్ పైడి కోరారు.

అమ్మవారిని దర్శించుకున్న ఆర్.కె.రోజా

పుత్తూరు (నగరి), సెప్టెంబరు 12 ప్రభాతవార్త : గంగమ్మ జాతరలో భాగంగా నగరి పట్టణంలో శుక్రవారం గ్రామ దేవతల ఊరేగింపు కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఓరుగుంటాలమ్మ దేవతను వరలక్ష్మి గాను, దేశమ్మ దేవతను సింహవాహిని గాను అలంకరించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకులు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భక్తి, శ్రద్ధలతో ఆమె అమ్మవారిని దర్శించుకుని హారతి ఇచ్చి తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు. గంగమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా వుండాలని ఆకాంక్షించారు.

పెళ్లకూరులో బిజెపి కార్యవర్గ సమావేశం

పెళ్లకూరు సెప్టెంబర్ 12 ప్రభాత వార్త: మండలంలో తాల్వాయిపాడు నందు గల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షులు కలిసేటి నరసింహులు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టవలసిన సేవకార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగింది. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు జరిగే సేవ పక్షోత్సవాలు స్వచ్ఛత అభియాన్ మరియు దీన దయాల్ పండిట్, గాంధీ జయంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు మరియు పదాధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని కలిసేటి నరసింహులు తెలియజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్